# మల్లికార్జునుడిని దర్శించుకున్న అడిషనల్ డైరెక్టర్

**అమీన్‌పూర్, జూలై 21, ప్రభాతవార్త:**
బీరంగూడలోని ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రం శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామిని దర్శించుకున్న సంతోష్ కుమార్ పాండే ఐటి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా అమీన్‌పూర్ మున్సిపల్ బీరంగూడలోని శ్రీభ్రమరాంబికా మల్లికార్జునస్వామి దేవస్థానంలో న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఐటీ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా సంతోష్‌కుమార్‌పాండే, హెచ్‌ఓడి ప్రదీప్, అనూబూ ప్రోటోకాల్ దర్శనం చేసుకున్నారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలుచేశారు. జిల్లాలోని ఐదు ప్రముఖ శివాలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నట్లు సంతోష్‌కుమార్ చెప్పారు. ఆలయకమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, కమిటీ సభ్యులు జి.మహిపాల్‌రెడ్డి, మల్లేశ్, దీపక్, చంద్రశేఖర్, ఎల్లయ్య, మహేష్, శ్రీను, మహేష్, లక్ష్మీకాంతరావు, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, ఈఓ శశిధర్, ఆర్ఐ శ్రీమాన్, అర్చకులు ప్రహ్లాద్ పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వారిని, అధికారులను ఘనంగా అర్చకులు సన్మానించారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# నర్సాపూర్‌లో బాలిక అదృశ్యం..

**నర్సాపూర్, జూన్ 21, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఓ బాలిక అదృశ్యమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఎస్సై బి.లింగం కథనం ప్రకారం... నర్సాపూర్ పట్టణంలోని కాజీ గల్లీకి చెందిన 19 సంవత్సరాల ఓ బాలిక ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుందని అన్నారు. ఈక్రమంలో శుక్రవారం రాత్రి ఇంట్లో అందరూ భోజనం చేసి పడుకున్న సమయంలో ఆ బాలిక కుటుంబ సభ్యులకు ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయిందన్నారు. తెల్లవారి చూసే వరకు ఇంట్లో కనిపించకుండా పోయింది. ఈమేరకు కుటుంబ సభ్యులందరూ చుట్టుపక్కల బంధువులు వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో అదృశ్యమైన బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.లింగం తెలిపారు.

# మంత్రిని సన్మానించిన ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్

**మిరుదొడ్డి, జూన్ 21, ప్రభాతవార్త:**
ఎస్సి,ఎస్టి,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రిగా హైదారాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్‌ను రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిబిఎఫ్ జాతీయకార్యదర్శి పి.శంకర్‌లు మర్యాదపూర కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కారించారు.



మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ వెంకటయ్య

# జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయమూర్తి




కంది జైలులో ఖైదీలకు సూచనలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర

**కంది/సంగారెడ్డి టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:**
కందిలోని సెంట్రల్ జైలును శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తిజి భవానిచంద్ర తనిఖీ చేశారు. జాతీయ, రాష్ట్ర సేవాధికార సంస్థ సూచనల మేరకు సెంట్రల్ జైలును సందర్శించి జైలులోని బేరక్లు, గదులు, వంటగది, మరుగుదొడ్లు, జైలు పరిసరాలను పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలపై న్యాయమూర్తి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అవసరమైన సదుపాయాలు, అవసరాలను అందేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌ను సూచించారు. కేసులను పరిష్కరించుకునేందుకు న్యాయసేవలను ఉచితంగా అందిస్తామని న్యాయమూర్తి ఖైధీలకు సూచించారు. ఖైదీలభోజనాన్ని న్యాయమూర్తి రుచి చూశారు. వంటగది, జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని బాధ్యులకు న్యాయమూర్తి భవానిచంద్ర ఆదేశించారు.

# యోగసాధన జీవితంలో భాగం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
యోగసాధన జీవితంలో భాగం చేసుకోవాలని...యోగాతో సంపూర్ణ వికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి అన్నారు. యోగాదినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి పాల్గొని యోగాచేసి మాట్లాడారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, మున్సిపల్ చైర్మన్ మంజుల, అయుష్ నోడల్ అధికారి ఉమాదేవి, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులు తోట అశోక్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పల్వన్‌కుమార్, దేవకీదేవి, రవికుమార్, అశ్రిత్‌కుమార్, పూర్ణిమయాదవ్, కాటం శోభరఘురామ్, తోట సంధ్య తదితరులు పాల్గొన్నారు.



యోగా చేస్తున్న కలెక్టర్ హైమావతి

**యోగా వలన మానసిక, శారీరక ప్రశాంతత..**
**-సిపి డాక్టర్ అనురాధ**

యోగా వలన మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని..మానవ మనుగడకు యోగా చాలా ముఖ్యమని సిపి డాక్టర్ అనురాధ అన్నారు. కార్యక్రమంలో సునీత, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిని ఆకస్మికతనిఖీ చేసిన కలెక్టర్

**-ఏకరూప దుస్తుల పంపిణీలో ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం**
**-స్పెషల్ ఆఫీసర్, ఇంచార్జి ప్రిన్సిపల్‌కు షోకాజ్ నోటీసులు**



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

**సదాశివపేట, జూన్ 21, ప్రభాతవార్త:**
సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ రోడ్‌లోగల కెజిబివి బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ఆకస్మికతనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో స్టోర్‌రూమ్, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నభోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూప్రకారం అందించాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీలో జాప్యం జరగడం పట్ల కలెక్టర్ ఎంఈఓ శంకర్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం సాయంత్రంలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులపంపిణీ పూర్తి కావాలని ఎంఈఓను ఆదేశించారు. ఈసందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఊర్మిళ, స్పెషల్ ఆఫీసర్ లలితలకు షోకాజ్ నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**పేటలో ఆర్వో ప్లాంట్‌ని ప్రారంభించిన కలెక్టర్..**
సదాశివపేటలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ప్రావీణ్య శనివారం సందర్శించారు. పాఠశాలకు అవసరమైనరంగులు ఆర్వో వాటర్‌ప్లాంట్, వేదిక మరమ్మతులు తదితర సౌకర్యాలు కల్పించిన వాటర్ ప్రైవేటు ఇండియా లిమిటెడ్, తువక్కం స్వచ్ఛంద సంస్థ ద్వారా కల్పించిన వాటికి కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభోత్సవం చేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫారం, కంప్యూటర్‌విద్య, తదితర విషయాలపై విద్యార్థులతో చర్చించారు.

# యోగా దినచర్యలో భాగం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




యోగ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి బ్యూరో జూన్ 21, ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు వేశారు. యోగ అభ్యాసం విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు, ఏకాగ్రత పెంపుదలకు దోహదం చేస్తుంది. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి గాయత్రిదేవి, మహిళా శిశు సంక్షేమ అధికారి లలితకుమారి, యువజనసేవలశాఖ అధికారి ఖాసీంబేగ్, ఆయుష్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వశాఖల జిల్లా అధికారులు, పోలీస్‌శాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు, ఎన్‌సిసి విద్యార్థులు, విద్యార్థినులు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతిని సాధించాలి..

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**
**-ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్**

**కొల్చారం, జూన్ 21, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం ఇందిరమ్మ ఇళ్లు అని, నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొల్చారం మండలపరిధిలోని సంగాయిపేటగ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల స్థలాలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. అనంతరం భూమిపూజ చేసి, ముగ్గుపోయించారు. శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడతగా ఇందిరమ్మ ఇళ్లకు మంజూరుపత్రాలు అందజేయగా ఇళ్లకు మార్కింగ్ వేగవంతంగా ఇవ్వడం జరిగిందన్నారు. లబ్దిదారులతో నేరుగా మాట్లాడుతూ, ప్రభుత్వనిబంధనలు తెలియజేస్తూ సాధ్యమైనంతవరకు ఇంటినిర్మాణం చేపట్టేవిధంగా సహకరిస్తామన్నారు. ఇళ్లనిర్మాణాలలో అధికారులు లబ్దిదారునికి అండగా ఉంటూ వెన్నంటి ప్రోత్సహించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిలో జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషిచేస్తామన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయిస్తామని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ నిర్మాణాలలో వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తారన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఇల్లు త్వరితగతిన నిర్మించుకునేవిధంగా లబ్దిదారులను ప్రోత్సహిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపిడివో రఫీక్ ఉన్నిసా, ఎంపిఓ కృష్ణవేణి, గ్రామకార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యారంగం బలోపేతంచేసే దిశగా చర్యలు..**
ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతంచేసే దిశగా అనేకచర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీకేంద్రంను శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. హాజరు పట్టికలు, రిజిష్టర్‌లు, తరగతి గదులలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. యూనిఫామ్స్, నోట్‌బుక్స్, టెస్ట్‌బుక్స్ అందించడం జరిగిందని, ప్రభుత్వపాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తామని ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నసౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో నూతన మెనూ ప్రకారం పిల్లలకు పోషక విలువగల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో కాసేపు గడిపారు. బోర్డుపై రాసిన పదాలను పిల్లలతో చదివించారు. చిన్నారులు కంఠస్థపద్యాలు చక్కగా చెప్పడంతో అభినందించారు. పిల్లలకు ఆటపాటలతో ప్రాథమికవిద్య నేర్పాలని, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఈ విషయమై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్లక్ష్యంవహిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీకేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రఫీక్ ఉన్నిసా, ఎంపిఓ కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన అవసరం

**-జిల్లా కలెక్టర్ హైమావతి**




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
మాదకద్రవ్యాల నిర్మూలనపై వారం రోజుల పాటు ప్రణాళిక ప్రకారం యువతకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం యాంటీ డ్రగ్స్ అవగాహన వీక్ 2025 కార్యచరణపై జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సంబంధితశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యం అనేది సమాజానికి ఒక చీడపురుగులాంటిదన్నారు. మాదక ద్రవ్యాలకు యువత అకర్షితులవుతున్నారని నిర్మూళన కోసం ఉన్నత విద్యాస్థాయి నుంచి ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, మెడికల్ తదితర విద్యాసంస్థలలో ఈనెల 26 వరకు మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు వేర్వేరుగా వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్స్ తదితర కాంపిటీషన్స్ నిర్వహించాలన్నారు. చివరి రోజు 26న జిల్లా కేంద్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ ర్యాలీని నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి వక్తలచే పెద్ద యెత్తున యువతకు అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ అవగాహన వాల్‌పోస్టర్‌ను అమె అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్‌అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, డిపిఆర్‌ఓ రవికుమార్, అడిషనల్ డిఆర్డిఓ విద్యా, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మూల స్వాతిగౌడ్**



గజ్వేల్ కోర్టు ఆవరణలో యోగా చేస్తున్న జడ్జ్ స్వాతిగౌడ్

**గజ్వేల్ టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:**
యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ మూల స్వాతిగౌడ్ అన్నారు. శనివారం గజ్వేల్ కోర్టు ఆవరణలో మండల్ లీగల్‌సర్వీస్‌కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాదినోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ దేశబోయిని నర్సింహులు, యోగామాస్టర్ శ్రీలక్ష్మీప్రసన్న, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, యోగా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

**శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో..**
గజ్వేల్ పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో శనివారం సరస్వతీ శిశుమందిర్, పతంజలి యోగా సమితి, మైభారత్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరేష్‌బాబు నిర్వహణలో జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్‌జడ్జ్ మూల స్వాతిగౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంద సాయినాథ్‌రెడ్డి, డాక్టర్ మీలో శ్రీధర్, విద్యుత్ ఎఈ మారుతి, పాఠశాల ప్రధానాచార్యులు హరిణ, యోగా శిక్షకులు రంగాచారి, శ్రీప్రసన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండరి, జిల్లా బాలలసంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, యోగా శిక్షకులు కడారి నరేంద్ర, మండల్ లీగల్‌సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, యామిని తదితరులు పాల్గొన్నారు. తదనంతరం మైభారత్ నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌లు అందజేశారు.

**మున్సిపల్ కార్యాలయంలో..**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో యోగా దినోత్సవాన్ని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుభరోసా నిధులు విడుదలచేయాలి

**-ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**
**-జిన్నారంలో బిఆర్ఎస్ పార్టీ ధర్నా**

**పటాన్‌చెరు, జూన్ 21, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గ రైతాంగానికి తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీకోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డినేతృత్వంలో, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుభరోసా నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మహాధర్నా, నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మఠం బిక్షపతిలతో కలిసి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం, జిన్నారం, పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండలాల్లో కలిపి సుమారు 42,302 ఎకరాల భూమికి రైతులు ఆధార పడుతున్నారని అన్నారు. అయితే ఇప్పటివరకు 27,120 మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమ కాకపోవడం వల్ల వేలాదిరైతులు ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలుకాకుండా ఉండటం, రైతులపై తీవ్ర అన్యాయం జరగడం, ఇది కోతల ప్రభుత్వం అనే వాస్తవాన్ని నలుదిశలా చాటుతోందని అన్నారు. రైతులకు వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. అనంతరం బిఆర్ఎస్‌శ్రేణులు స్థానిక తహసీల్దార్‌కు రైతుభరోసా నిధులు విడుదలచేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్‌గౌడ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, తెల్లాపూర్ మాజీసర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పిటిసి కొలన్ బాల్‌రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, గుమ్మడిదల మండలం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, జిన్నారం మండలం అధ్యక్షుడు రాజేష్, గుమ్మడిదల మండలం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు పరమేష్‌యాదవ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు

# ఈనెల 30 వరకు మూడు నెలల బియ్యం పంపిణీ

**-మెదక్ డిఎస్ఓ నిత్యానంద**



గోదామును ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్ఓ నిత్యానంద

**నర్సాపూర్, జూన్ 21, ప్రభాతవార్త:**
తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్దిదారులకు ఈనెల 30 తేదీ వరకు మూడు నెలల సన్నబియ్యం పంపిణీచేస్తామని మెదక్ డిఎస్ఓ నిత్యానంద అన్నారు.శనివారం నర్సాపూర్ పట్టణంలోని 32,12వ రేషన్ దుకాణాలతోపాటు ఎమ్ఎల్ఎస్ పాయింట్ గోదామును ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా గోదాములోని పలు రికార్డులను బియ్యంనిల్వలను అదేవిధంగా రేషన్ దుకాణాలోని రికార్డులను, బియ్యం నిల్వలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా డిఎస్ఓ నిత్యానంద మాట్లాడుతూ రేషన్ కార్డు దారుల అందరికి వంద శాతం బియ్యం పంపిణీచేయాలని రేషన్ డీలర్లకు ఆయన సూచించారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 70శాతంమంది కార్డుదారులకు బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్‌సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్, గోదాం ఇంచార్జ్ నయీముద్దీన్, రేషన్‌డీలర్లు ఉన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

**జహీరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.ప్రావీణ్యను శనివారం బిఆర్ఎస్ శాసనసభ్యులు కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టర్‌ను కలిసినవారిలో జహీరాబాద్, సంగారెడ్డి శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్, డిసిఎంఎస్‌చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు ఉన్నారు.

# ప్రైవేటు అసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ అసుపత్రులు

**-ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ**



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

**బెజ్జంకి, జూన్ 21, ప్రభాతవార్త:**
ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా నేడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల సౌకర్యాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తోటపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం,వడ్లూరులో అంగన్‌వాడీ కేంద్రం, గాగిల్లాపూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బెజ్జంకి ఆదర్శ పాఠశాలలో సైన్స్ ల్యాబ్,కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో అదనపు గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపిడివో కార్యాలయంలో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. తోటపల్లిలో వైద్య సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్, తహశీల్దార్ చంద్రశేఖర్, వైద్యాధికారి కృష్ణతేజ, ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దామోదర్, రత్నాకర్‌రెడ్డి, సంతోష్,పోచయ్య, శ్రీకాంత్, మదుసూధన్‌రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో యోగాదినోత్సవం

యోగాసనాలువేస్తున్న న్యాయమూర్తి కవితాదేవి



**జహీరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:**
పట్టణంలోని కోర్టు ఆవరణలో యోగ దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తి, న్యాయవాదులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి, మండల లీగల్‌సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవితాదేవి, జూనియర్‌సివిల్‌జడ్జి మొహమ్మద్ అబ్దుల్‌ఖలీల్, బార్‌అసోసియేషన్‌అధ్యక్షులుగోపాల్, ఉపాధ్యక్షులుమాణెన్న, కోర్డుసిబ్బంది, న్యాయవాదులు, పారాలీగల్‌వాలంటీర్లు పాల్గొన్నారు.

## 4వ డివిజన్‌లో రోడ్డు పనులు ప్రారంభం



హన్మంత్‌రెడ్డిని సన్మానించిన స్థానిక ప్రజలు

**నిజాంపేట్, జూన్ 21, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 4వ డివిజన్ మంజీరా వాటర్ ట్యాంక్ రోడ్ పరిధిలో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించారు. వారి సమస్యపై స్పందించిన హన్మంత్‌రెడ్డి మున్సిపల్ స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి రూ.20,00,000 రూ మంజూరు చేయించారు. శనివారం మంజూరైన నిధులతో రోడ్డు పనులను నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మద్ది నారాయణరెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, సుబ్బు, యుగేంధర్ రెడ్డి, వెంకట్ రావు యాదవ్, శివ కుమార్, మహమూద్, నారాయణ రెడ్డి, చంద్ర, చంద్ర శేఖర్, రమేష్, రామారావు , ఆది, రాజేష్, జగదీష్, నెహ్రూ, పవన్, శ్రీనివాస్, మధు, గోపాల్, రాఘవేంద్ర, గవాస్కర్, మోహన్, రమారవు, శివ మహేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, విజయ్ కుమార్, సందీప్ రెడ్డి, గూడూరు మురళీకృష్ణ, దాసరి మహేష్, జెగ్గా మధుసూదన్ రెడ్డి, సయ్యద్ రఫత్, చిరంజీవి, వీరబాబు గౌడ్, రవీందర్ రెడ్డి, వాసు వరగాని, బికాంక్ష, రమేష్, బలవంత రెడ్డి, (లడ్డు), మల్లికార్జున్, రామచంద్రనాయక్, తులసి దాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టీ గోల్ఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక టోర్నీ

### ఉత్సాహంగా పాల్గొన్న 124మంది గోల్ఫర్లు



పోటీల్లో గెలుపొందిన విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీ గోల్ఫ్ ఫౌండేషన్, స్టూడియో అనంత సంయుక్తంగా ప్రత్యేక గోల్ఫ్ టోర్నీని నిర్వహించాయి. గచ్చిబౌలీ బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్ లో జరిగిన ఈ టోర్నీలో రికార్డు స్థాయిలో 124 మంది గోల్ఫర్లు పాల్గొన్నారు. గ్రాస్ విన్నర్‌గా అనూజ్ మెహతా, బెస్ట్ లేడీ గోల్ఫర్ గా రితికా శాంట్ కేశ్వని, మెంబర్ కేటగిరీ విన్నర్ గా రాజశేఖర్ రాయపరోలు, హ్యాండీక్యాప్ కేటగిరి 18 విన్నర్ గా టీటీవీఆర్ ప్రసాద్, హ్యాండీ క్యాప్ 19 విన్నర్ గా జేపీ రెడ్డి నిలిచారు. విజేతలకు స్టూడియో అనంత ఫౌండర్ చైతన్య , కో ఫౌండర్ ప్రవంతి, బౌల్డర్ హిల్స్ సీఎఫ్ వో మధుసూదన్, జనరల్ మేనేజర్ పాపిరెడ్డి, డీఎస్ఆర్ గ్రూప్ డైరెక్టర్ సాహిత్ రెడ్డి, ఫోకస్ డెంటల్ కేర్ డాక్టర్ అజయ్ కృష్ణ, నైలా ఎయిర్ వాటర్ పార్టనర్ మధుసూదన్ రావు ట్రోఫీలు అందజేశారు. బ్రీత్ అండ్ బర్డీ పేరుతో నిర్వహించిన యోగా డే టోర్నీకి ఇంత మంచి స్పందన రావడం సంతోషంగా ఉందని బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్ సీఎఫ్ వో మధుసూదన్ రావు చెప్పారు.

## విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### -ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:**

విద్యార్థులు విద్యలో రాణించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం అడిక్‌మెట్ డివిజన్‌లోని విద్యానగర్ ఎస్‌వీఎస్ స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాతో కలిసి ఉచితంగా నోటు పుస్తకాలను అందించారు. డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాణి గారు కరస్పాండెంట్ రమేష్, స్థానికబిఆర్ఎస్ నాయకులు కే సురేందర్, అనురాధ, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, హరీష్, అబ్బూ,విక్కీ మాధవి ప్రియాంక,పవన్, సత్యనారాయణ,ఖాళీలు, గిరి, నాగ శ్రీ పాల్గొన్నారు. విద్యలో రాణించి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలన్నారు.

## ఉద్యమకారులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తా : మహేష్‌కుమార్‌గౌడ్



టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి

**చిక్కడపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తానని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. శనివారం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఉద్యమకారులకు నెలకు రూ.30వేల ఫింఛన్‌తో పాటు 250 గజాల స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబాలను అండగా ఉండాలనే తమ జేఏసీ అభిమతమని అన్నారు. వీటితో పాటు హెల్త్‌కార్డుతో పాటు, ఉచిత బస్సు ప్రయాణం, 100 ఎకరాల్లో స్మృతివనం, సబ్సిడీతో రుణాలు ఇవ్వడంతో పాటు ఇతర అన్ని రంగాల్లో మూడు శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర వైస్‌చైర్మన్ పి.తుల్జారెడ్డి, ఎవి.రావు, శంకర్‌రావు, ప్రవీణ్, ప్రసాద్, అంజలి, లావణ్య, సుచరిత, కమలమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.



మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



రిటైర్డ్ జడ్జ్ జనార్ధన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవంలో యోగా చేస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



గాజులరామారం డివిజన్ ఆక్సిజన్ పార్కులో యోగా చేస్తున్న రావుల శేషగిరి



సుచిత్ర నారాయణ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



బౌద్ధనగర్ మెయిన్ రోడ్డు పాత అన్నపూర్ణ మెస్ వద్ద ఏర్పాటు చేసిన యోగాలో కార్యక్రమం పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు పి.సాయి ప్రసాద్ గౌడ్, డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ ,తదితరులు





యోగా డే సందర్భంగా పికెట్ గార్డెన్‌లో మొక్కలు నాటుతున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్ బానుక నర్మధ,జంపనప్రతాప్, దైవజ్ఞవర్మ తదితరులు



కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకల్లో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్





లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో యోగాలో పాల్గొన్న నేతలు



ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో యోగా చేస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి తదితరులు



ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి తదితరులు



యోగా చేస్తున్న ఆర్.ఆర్.ప్రసాద్ గురూజీ



కార్వాన్ కుల్సుంపుర పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు



గుడిమల్కాపూర్ బాలాజీ నగర్ కాలనీలో జరిగిన యోగా డే వేడుకలు





సనత్ నగర్‌లోని వెల్ఫేర్ గ్రౌండ్‌లో యోగా దినోత్సవంలో పాల్గొన్న పలువురు నేతలు



చికోటి గార్డెన్‌లో యోగా కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజును సత్కరిస్తున్న సీనియర్ సిటిజన్స్.



విక్టరీ ప్లేగ్రౌండ్‌లో నిర్వహించిన యోగలో పాల్గొన్న బిజెపి నాయకులు



హఫీజ్‌పేట్‌లో యోగా దినోత్సవ వేడుకల్లో యోగా చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్ తదితరులు



పిజేఆర్ స్టేడియంలో యోగా డే సందర్భంగా యోగా గురువులను సత్కరిస్తున్న విద్యార్థులు



మహిళ దక్షత సమితి ఆధ్వర్యంలో యోగా డే పాల్గొన్న డాక్టర్‌సరోజ్ బజాజ్ తదితరులు



దివ్యజ్యోతి స్కూల్‌లో యోగ చేస్తున్న విద్యార్థులు

# నగరంలో ఘనంగా యోగా దినోత్సవం

## నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా, పనులు పూర్తికాలేదు : రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, జూన్ 21 ప్రభాతవార్త**

నిదులు మంజూరై ఏళ్లుగా గడుస్తున్నా అభివృద్ధిపనులను కొనసాగించటంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని బిజేపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు యం. రవికుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. హఫీజ్‌పేట్ డివిజన్ బిజేపి నేత అనూష మహేశ్‌యాదవ్ సమక్షంలో, డివిజన్ బిజేపి అధ్యక్షులు జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ మంజీరారోడ్డు నుంచి చందానగర్ మునిసిఫల్ కార్యాలయం వరకు ఉన్న ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. నిత్యనరకాన్ని తలపిస్తున్న హఫీజ్‌పేట్, చందానగర్ మంజీరాపైప్‌లైన్ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ బిజేపీ ఆధ్వర్యంలో నిరసన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వేసవికాలం మొత్తం విశ్రాంతి తీసుకుని బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తు, ప్రజల ఇబ్బందులను గాలికి వదలివేయటం దురదృష్టకరమన్నారు. వర్షాకాలం నెత్తిమీదికి వచ్చిన సమయంలో అధికారులు ఇప్పుడు నిద్ర మత్తు వదలి ఎక్కడ రోడ్డు అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుండటం రాక్షసానందమే అవుతుందన్నారు. రోడ్ల మరామ్మత్తు పనులు వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రోడ్ల సమస్యలపై డిప్యూటి కమిషనర్‌కు సమగ్రంగా వినతిపత్రం వ్రాసి, జిహెచ్ఎంసీ కార్యాలయంలో కూడా అందించటం జరిగిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరంచారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజక వర్గ కన్వీనర్,కో కన్వీనర్,రాష్ట్ర,జిల్లా, డివిజన్, మాజీ ,నూతన అధ్యక్షులు, మహిళా మోర్చా, యువ మోర్చా,వివిధ కాలనీల వాసులు పాల్గొన్నారు.



చందానగర్-హఫీజ్‌పేట్ మంజీరారోడ్డును వెంటనే నిర్మించాలని నిరసన చేస్తున్న బీజేపీ నేతలు, కార్యకర్తలు

## 7న ఒంగోలులో 'మాదిగ మహా మేళా



సమావేశంలో మాట్లాడుతున్న బ్రహ్మయ్య

**సైఫాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జులై 7వ తేదీన ఒంగోలు మున్సిపల్ గ్రౌండ్‌లో 'మాదిగ మహా మేళా' నిర్వహిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య తెలిపారు. మాదిగ అమర వీరుల త్యాగాల ఫలితంగానే వర్గీకరణ వచ్చిందని ఏ ఒక్కరివల్ల రాలేదని స్పష్టం చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఆర్‌పిఎస్ నేతలు ఇటుక రాజుమాదగ, విజయ్‌కుమార్ మాదిగలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ 30 సంవత్సరాల క్రితం ఈదుమూడి గ్రామంలో ఆవిర్భవించిందని, 7వ తేదీన ఆ గ్రామంలో మాదిగ అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఈ స్థూపం వద్దకు మంద కృష్ణమాదిగ వస్తే ఆహ్వానిస్తామని లేకపోతే మాదిగల ద్రోహిగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఒంగోలులో జరిగే మహా మేళాకు మాదిగ సంఘాల నాయకులు, వివధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు పాల్గొంటారని తెలిపారు. మూడు దశాబ్ధాలు పాటు జరిగిన ఎంఆర్‌పిఎస్ ఉద్యమంలో ఆనేక మంది ఆత్మబలి దానాలు చేసుకోగా, ఆనేక మంది జైలుపాలైనారని, ఇంకా చాలా మంది కోర్టుల చుట్టు తిరుగుతున్నారని, వారందరి సహకారంతో వర్గీకరణ సాధ్యమైందని, ఇటు తెలంగాణ ప్రభుత్వం అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్గీకరణ చేయడంలో పూర్తిగా సహకరించాయని చెప్పారు. అమరుల కుటుంబాలను రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు అదుకోవాలని వారు కోరారు.

## క్రీడల్లో సైతం విద్యార్థులను ప్రోత్సహించాలి

### - రాజ్యసభ సభ్యులు డా లక్ష్మణ్



**ముషీరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** విద్యతో పాటు క్రీడలలో సైతం రాణించే విధంగా తల్లితండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ సూచించారు. ప్రధాన మోదీ 11 సంవత్సరాల పాలనను పురస్కరించుకుని శనివారం సాయంత్రం భోలక్‌పూర్ డివిజన్‌లోని ఘంటసాల క్రీడా ప్రాంగణంలో షటిల్ బ్యాట్ మెంటన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లక్ష్మణ్ హాజరై టోర్నమెంటులో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తూ, క్రీడలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్, కార్పోరేటర్‌లు పావని వినయ్‌కుమార్, రచనశ్రీ, బీజేపీ నాయకులు రమేష్‌రాం, రాజశేఖర్, బబ్లూ, బిజ్జి కనకేష్, బొల్లంపల్లి రాంరెడ్డి, సలంద్రి శ్రీనివాసయాదవ్, వెంకటేష్, మహేందర్‌బాబు పాల్గొన్నారు.

## శక్తి స్వరూపిణి విజయదుర్గ అమ్మవారు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద

**జీడిమెట్ల, జూన్ 21, ప్రభాతవార్త**

శక్తి స్వరూపిణి విజయదుర్గ అమ్మవారు అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం మార్కెట్ రోడ్‌లోని శ్రీ విజయ దుర్గా సమేత బంగారు మైసమ్మ దేవాలయం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన విజయదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు హేమలత సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఆఫీసర్ ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దేవాలయ చైర్మన్ వెంకటస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారా సింగ్, కావలి రవి, వేణు ముదిరాజ్, గట్టు అశోక్, చెక్క సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అవంతి విద్యాసంస్థ ప్లేస్‌మెంట్ సక్సెస్‌మీట్



ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్‌లో పాల్గొన్న ప్రొఫెసర్ కె. శశికాంత్,అవంతి శ్రీనివాసరావు,దేవాశిష్ ఘోష్ తదితరులు

**హైదరాబాద్ జూన్ 21, ప్రభాతవార్త :**

అవంతి డిగ్రీ పీజీ కాలేజీ ఆధ్వర్యంలో శనివారం 'అచీవర్స్ డే ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభ, కృషి, అవంతి సంస్థ విద్యా ప్రమాణాలపై ప్రతిబింబంగా ఈ వేడుక నిలిచింది. కార్యక్రమం ఆరంభంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా.రాకేష్ మనుకా కాలేజీ నివేదికను వినిపించారు. అనంతరం అవంతి విద్యాసంస్థ చైర్మన్, మాజీ మంత్రి మాట్లాడుతూ విద్యార్థులను సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాల్లో ఎంపికైన విద్యార్థులను అభినందించారు.తర్వాత అవంతి పీజీ కాలేజీ, దిల్‌షుఖ్‌నగర్ ప్రిన్సిపాల్ డా.ఎస్. అప్పారావు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.అవంతి విద్యాసంస్థ డైరెక్టర్ డా.వై.జయప్రద విద్యార్థులను అభినందించారు. అవంతి డిగ్రీ పీజీ కాలేజీ డైరెక్టర్ డా.వెంకటరావు తల్లిదండ్రుల పాత్ర గురించి స్పష్టంగా ప్రస్తావించారు.ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అలీమ్‌ఉద్దీన్ ఎన్నాళ్ళు విద్యార్థులు ఉద్యోగాల్లో ఎంపికయ్యారో,అత్యధికంగా రూ.9 లక్షల వార్షిక వేతనంతో సంస్థ అందించిన ఉద్యోగాల గురించి వివరించారు. గెస్ట్ ఆఫ్ ఆనర్ హాజరైన కంట్రీ హెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేవాశిష్ ఘోష్ తాను ఇచ్చిన ప్రేరణాత్మక ఉపన్యాసంలో పరిశ్రమ అవసరాలు,విద్యార్థులు ఎలా భవిష్యత్తులో నాయకులుగా ఎదగాలో వివరించారు. జీవితం కోసం ఒక సూత్రాన్ని కూడా పంచుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్నఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె. శశికాంత్ సమగ్ర విద్య పోటీ ప్రపంచంలో దాని ప్రాముఖ్యతపై దృష్టి పెట్టారు. ఇదే కేవలం ముగింపు కాదని, కెరీర్‌లో ఆరంభం మాత్రమే అని అన్నారు. తరువాత బహుమతుల ప్రదానం జరిగింది, ఈ కార్యక్రమం అవంతి విద్యాసంస్థలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, వృత్తిపరమైన అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తాయో వెల్లడించింది.

## రాష్ట్ర క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కృషి చేయాలి



మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ ఫాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్

**చిక్కడపల్లి జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ ఫాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను శనివారం ఘనంగా సత్కరించి అభినందించారు. అంతకుముందు క్రైస్తవ మతపెద్దలు ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర బిషప్ కౌన్సిల్ అధ్యక్షుడు బిషప్ విల్సన్ సింగం, మెదక్ డియోసీస్ వైస్‌చైర్మన్ రెవరెండ్ విన్‌స్టన్, ఎంబి చర్చ్ నుంచి మెన్నో జోయల్, ఎంసిఐ నుంచి సి.బెన్నినోయ్ రిచర్డ్, హెచ్‌బ్రోన్ నుంచి బి. ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో క్రైస్తవులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి నూతనంగా మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ నాయకత్వంలో సమసిపోతాయనే ఆశాభావాన్ని గోనె సాల్మన్‌రాజ్ వ్యక్తం చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం


యోగా విన్యాసం చేస్తున్న చిన్నారులు


మాట్లాడుతున్న ఎస్సై నగేష్


యోగాదినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


యోగాదినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


యోగాదినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


కాఫీ సీక్రెట్స్‌లో యోగాసనాలు వేస్తున్న దృశ్యం


యోగాదినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


యోగాదినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


రాజారామ్ తండాలో యోగా దినోత్సవం


మోర్గి మోడల్ కశాశాలలో యోగ దినోత్సవం


సిద్దిపేటలో యోగ చేస్తున్న విద్యార్థులు


నర్సాపూర్ చిల్డ్రన్స్ పార్కులో యోగా దినోత్సవం

**మునిపల్లి మండలంలో యోగా దినోత్సవం..**

**మునిపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవాన్ని మునిపల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ పాఠశాలలో విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ప్రాణాయామం, మెడిటేషన్ చేయించారు. యోగాతో రోగాలు దూరమవుతాయని, యోగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. బుధేరాలోని సెలస్టికా విద్యాలయంలో నిర్వాహకులు ఆంజనేయులు అధ్వర్యంలో విద్యార్థులు వేసిన ఆసనాలు పలువురిని ఆకర్షించాయి. ఈసందర్భంగా యోగా గురువు రామరాజును శాలువాతో సన్మానించారు.

**యోగా దినచర్యలో భాగం కావాలి: ఎస్సై..**

**సదాశివపేట, జూన్ 21, ప్రభాతవార్త:**
యోగా దినచర్యలో భాగం కావాలని సదాశివపేట ఎస్సై నగేష్ అన్నారు. సదాశివపేటలోని విజ్ఞాన్ మోడల్ స్కూల్‌లో యోగ డే ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని యోగాశిక్షకుడు శివకుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు చింత సాయినాథ్, సదాశివపేట చౌకిమఠం వీరశైవలింగాయత్ సమాజం అధ్యక్షుడు, బిఆర్ఎస్‌పార్టీ పట్టణాధ్యక్షుడు చిల మల్లన్న, అశోక్‌గౌడ్, విద్యార్థులు, తల్లిదండ్రులు 1983,84 పదవతరగతి పూర్వవిద్యార్థులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్ జడ్పిహెచ్ఎస్‌లో..**

**న్యాల్‌కల్, జూన్ 21, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన న్యాల్‌కల్‌తోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లోని ప్రభుత్వపాఠశాలల్లో, మిర్జాపూర్(బి) లోని పిహెచ్‌సి, సిహెచ్‌సిలో యోగాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. న్యాల్‌కల్ జడ్పిహెచ్ఎస్‌లో న్యాల్‌కల్ పిహెచ్‌సి ఆయుర్వేదిక వైద్యులు డాక్టర్ గణపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వైవాలి, జడ్పిహెచ్ఎస్, ప్రాథమికపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**మైకోడ్‌లో యోగాను ఆచరిస్తున్న విద్యార్థులు..**

**మనూర్, జూన్ 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో యోగాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మైకోడ్‌పాఠశాలలో విద్యార్థులు యోగామాస్టర్ యం.శివరాజ్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత, అక్బర్, ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్, రాజ్‌కుమార్, విఠల్, విద్యార్థులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్ జడ్పిహెచ్ఎస్‌లో..**

**సిర్గాపూర్, జూన్ 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ప్రైమిస్టర్ స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో యోగాదినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల పిడి కె.సంతష్ ఆధ్వర్యంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, నిహారిక, మధుకర్‌రెడ్డి, శ్రీరామ్, సచిన్, వెంకట్‌రావు, సిఆర్‌పి శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉస్మాన్‌నగర్ కాఫీ సీక్రెట్స్‌లో యోగాసనాలు..**

**బిహెచ్ఈఎల్‌లో..**

**రామచంద్రాపురం, జూన్ 21, ప్రభాతవార్త:**
యోగాదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మాన్‌నగర్‌లోని కాఫీసీక్రెట్స్ పరిసరాల్లోని మైదానంలో యోగాసనాలు వేశారు. ఆయా గేటెడ్ కమ్యూనిటీల నుంచి 300మందివరకు యోగాసనాలు వేశారు. స్ఫూర్తి కుటుంబానికి చెందిన యోగాగురువుల ఆధ్వర్యంలో ప్రజలు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ సంగారెడ్డి, తేనె కార్యవర్గ సభ్యులు రవి కమణ, మదన్‌మోహన్, రామ్‌కుమార్, రవికిరణ్, కాఫీ సీక్రెట్స్ అధినేత సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

**బిహెచ్ఈఎల్‌లో యోగ దినోత్సవం...**
బిహెచ్ఈఎల్ రామచంద్రాపురం యాజమాన్యం ఆధ్వర్యంలో మానవవనరులకేంద్రంలో ఘనంగా యోగా దినోత్సవం జరుపుకున్నారు.ఉద్యోగులు,సిబ్బంది యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో జిఎం ఈ.చంద్రశేఖర్, డాక్టర్ సంధ్యకర్, రఘునాథ్ మేత్రె, టి.నందు, ఎవి నాగభూషణం, డిఆర్ఓలు, అధికారులు, యూనియన్లు, సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**చౌటకూరులో..**

**చౌటకూరు, జూన్ 21, ప్రభాతవార్త:**
యోగాదినోత్సవాన్ని శనివారం మండల కేంద్రమైన చౌటకూరుతోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లోని పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఎన్‌సిసివిద్యార్థులు, ఎన్‌సిసిఅధికారి భాస్కర్ ఆధ్వర్యంలో యోగాసనాలువేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, సూర్యారావు, రవీందర్, ఎలీషా, లలితదేవి, విజయ, కవిత, అరుణ, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆయుర్వే దిక్ వైద్యశాల ఆధ్వర్యంలో..**
ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యమందిర్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల ఆధ్వర్యంలో జరిగిన యోగాదినోత్సవ కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ సబిత, ఫార్మసిస్ట్ నరసయ్య, ఎస్ఎన్ఓ అజీమ్, ఆశా వర్కర్లు శోభ, సంతోష పాల్గొన్నారు.

**శివంపేట జడ్పిహెచ్ఎస్‌లో..**
యోగాదినోత్సవాన్ని మండల పరిధిలోని శివంపేటలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం.వేదశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ జిల్లా కో-ఆర్డినేటర్ పల్లవి, షీ-టీం యం సంతోషి, పుల్‌కల్ పోలీసు ఠాణా మహిళా కానిస్టేబుళ్లు కె.శివాని, వి.శకుంతల, వ్యాఖ్యాత కె.వీరేశం, ఎస్.రాములు, ఉపాధ్యాయులు అబ్దుల్ ఖదీర్, పి.మల్లేశం, ఎన్.రాములు, కె.శైలజ, యం.శ్రీదేవి, సునీతాబాయి పి.సునీతామేరి, వాణిశ్రీ, సఫియా, జూనియర్ అసిస్టెంట్ ఎన్.రమేష్, రికార్డు అసిస్టెంట్ యం.మాజిత్ తదితరులు పాల్గొన్నారు.

**సుల్తాన్‌పూర్ జెఎన్‌టియుహెచ్‌లో..**

**చౌటకూరు, జూన్ 21, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జెఎన్‌టియుహెచ్‌లో యోగాదినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రాండ్‌మాస్టర్ ప్రబోధ్ అచ్యుత్ హాజరై ఎన్‌సిసివిభాగం ఆధ్వర్యంలో విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య రాఘవేందర్‌రావు, విభాగ అధిపతులు ఆచార్య జోషి శ్రీపాద, ఆచార్య సునీత, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**రాజారాం తాండాలో..**

**కంగ్టి, జూన్ 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కంగ్టితో పాటు మండల పరిధిలోని రాజారామ్‌తండాలో యోగాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి, మండలవిద్యాధికారి రమి మోద్దీన్, గ్రామ యువత, మాజీ సర్పంచ్ రాథోడ్ పల్లవి, ఎఎన్ఎం శ్రీలత, ఎఈఓ నరేష్, గోపాలమిత్ర మోహన్, తండావాసులు బలదేవ్, శ్యామ్, బన్సీలాల్, భాస్కర్, మీట్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మోర్గి మోడల్ కశాశాలలో..**

**నాగల్‌గిద్ద, జూన్ 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో యోగాదినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. మండలపరిధిలోని మోర్గి మోడల్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు.

**సిద్దిపేటలో..**

**కొమురవెల్లి/సిద్దిపేట అర్బన్, జూన్ 21, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని గురువన్నపేట పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి చిలుక కరుణాకర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొని యోగా చేశారు.

**సిద్దిపేటలో అర్బన్‌లో..**
సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి ఉన్నతపాఠశాలలో యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో హెచ్ఎంతో పాటు టీచర్లు, ఫిజికల్ డైరెక్టర్ రజిని ఆధ్వర్యంలో యోగా చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయకుమార్, పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

**మెరిడియన్ స్కూల్ అండ్ కాలేజీలో..**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మెరిడియన్ స్కూల్ అండ్ కాలేజీలో యోగాదినోత్సవాన్ని సంబురంగా నిర్వహించారు. కార్యక్రమంలో యోగా గురువులు పాల్గొని విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు యోగా చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ దేవేందర్‌రెడ్డి, రాజావెంకటరెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి, సౌజన్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**చింతమడక ఉన్నత పాఠశాలలో..**
సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సిద్దిపేట ఆధ్వర్యంలో యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గందె ఈశ్వర్‌చరణ్ పాల్గొన్నారు.

**నర్సాపూర్ చిల్డ్రన్స్ పార్కులో..**

**నర్సాపూర్, జూన్ 21, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌లో యోగాదినోత్సవం పురస్కరించుకొని శనివారం నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్స్‌పార్కులో బిజెపిపార్టీ మండల అధ్యక్షుడు నీలి నాగేష్, పట్టణబిజెపి అధ్యక్షులు నీరుడి చంద్రయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులతోకలిసి దశాబ్దిఉత్సవాల్లోభాగంగా యోగాదినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మెదక జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు మురళియాదవ్, బిజెపి ఓబిసిమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, మాజీ కౌన్సిలర్లు సంఘసాని సురేష్, గోడ రాజేందర్, బుచ్చేష్‌యాదవ్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు గుండం శంకర్, జిల్లా కార్యవర్గసభ్యులు బాదె బాలరాజ్, పట్టణ ప్రధానకార్యదర్శి బోర్వెల్ రాంరెడ్డి, సంఘసాని రాజు, నాయకులు నాగేష్‌గౌడ్, మహేందర్ గౌడ్, బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..**
నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్ ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో యోగాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమేష్, డాక్టర్ రవి, ఆరిఫ్, ప్రోగ్రాంఅధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు


ఆలయం వద్ద రుద్ర హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:**
వర్గల్ మండల పరిధిలోని మజీద్‌పల్లి గ్రామంలో శనివారం శ్రీ పోచమ్మతల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం గణపతిపూజ, రుద్రహోమం, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ పోచమ్మతల్లి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రావు, గుడాల మనోహర్, శివరాములు, రమేష్‌గౌడ్, రాజులుగౌడ్, కనకయ్య, నరేష్‌గౌడ్, మహేష్, వేణుగోపాలరావు, పరమేశ్వర్, ఇల్లెందుల శ్రీనివాస్, పూజారి లక్ష్మణమూర్తి, కుమ్మరి పూజారులు సత్తయ్య, చెన్నయ్య, గ్రామప్రజలు, భక్తులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కాకతీయనగర్ కాలనీలో బోరు ఏర్పాటు

-కార్పొరేటర్ పుష్పనగేష్


కాకతీయనగర్ కాలనీలో బోరును చేయిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూన్ 21, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్‌లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు శనివారం హెచ్ఎండిఎ శాఖ ద్వారా సొసైటీ కార్యాలయ ఆరవణలో బోర్‌వెల్ వేసేందుకు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి బోరును డ్రిల్ చేయించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అమృత్‌సాగర్‌వాసులు నరేంద్రబాబు, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవితేజ, శంకర్‌నాయక్, జిలానీ, వెంకట్‌రావు, కృష్ణ రెడ్డి, ఎస్ఎం.రవి, ధనసిరి ప్రకాష్, రావు రమేష్, ఉమాశంకర్, పాండురంగం, మాణయ్య, ప్రవీణ్, సలాం, మునీందర్, రమేష్, శేషరెడ్డి, కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక మహిళలకు అవగాహన


స్వయం సహాయక మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం


**మనూర్, జూన్ 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌లోని రైతువేదికలో శనివారం స్వయం సహాయక మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయాలన్న సంకల్పంతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనియర్ ఆఫ్ ఇండియా ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న రైసింగ్ ఆండ్ యాక్సలరేటింగ్ ఎంఎస్ఎంఈ ఫెర్మార్మెన్స్‌లో భాగంగా మహిళలకు తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ, గ్రామీణ పేదరికనిర్మూలనసంస్థలు సంయుక్తంగా ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమం అనంతరం మార్కెటింగ్ మెలకువలపై, నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎల్ఈఎఐ ట్రెజరర్ కె.మహాలక్ష్మి, డిపిఎం మల్లేశం, సత్యనారాయణ, ఎపియం విశేశ్వర, ఆయామండలాల ఎపిఎంలు తదితరులు హాజరయ్యారు.

## పిల్లలకు రోగనిరోధకశక్తి టీకాలు


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి

**కొండాపూర్, జూన్ 21, ప్రభాతవార్త:**
పిల్లల ఆరోగ్యంకోసం రోగనిరోధక శక్తి టీకాలు వేయించుకునేలా సిబ్బందికి అవగాహన కల్పిస్తూ చిన్నపిల్లలకు టీకాలు వేయించాలని జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని గారకుర్తి గ్రామంలో చిన్నపిల్లలకువేసే వ్యాక్సినేషన్ టీకాలరికార్డులను పరిశీలించారు. చిన్నపిల్లలు భవిష్యత్తులో రోగాలబారిన పడకుండా వారిశరీరంలో యాంటీబాడీస్‌ను పెంచడానికి టీకాలు పనిచేస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో వేసి టీకాలను చిన్నారులకు వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు రసజ్ఞ, ఎఎన్ఎంలు శ్రీలత, పుష్పలతలు ఉన్నారు.

## కేతకిని దర్శించుకున్న భారత అదనపు సంచాలకులు


ఆలయాన్ని దర్శించుకుంటున్న భారత అదనపు సంచాలకులు సంతోష్‌కుమార్‌పాండే

**ఝరాసంగం, జూన్ 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువుండి నిత్యం భక్తులచే పూజలందుకుంటూ దక్షిణకాశీగా ప్రసిద్ధిచెందిన శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం భారత అదనపుసంచాలకులు సంతోష్‌కుమార్‌పాండే దర్శించుకున్నారు. ఆలయానికిచేరుకున్న సంతోష్‌కుమార్‌పాండేను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా సంతోష్‌కుమార్‌పాండే ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్‌పాండేకు ఆశీర్వచనాలు అందచేయగా ఆలయ ఈఓ శివరుద్రప్ప, ఆలయకమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌లు శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలరావు, ఎస్ఐ నరేష్, పోలీసు, ఆలయసిబ్బంది ఉన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులకు రైతుల విశేషస్పందన

-35 రెవెన్యూ గ్రామాల్లో 2633 దరఖాస్తులు స్వీకరణ
-నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్



రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న మండల తహసీల్దార్ శ్రీనివాస్

**నర్సాపూర్, జూన్ 21, ప్రభాతవార్త:**
రైతులు ఎన్నో రోజులుగా భూసమస్యలతో అనేక ఇబ్బందులకుగురయ్యారని భూసమస్యల పరిష్కార దిశగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులకు, గ్రామాలలో రైతుల నుండి మంచి స్పందన వచ్చిందని ఈ సదస్సులతో రైతుల భూసమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని గ్రామాలలో భూరెవెన్యూసదస్సులు నిర్వహించగా. ఈసదస్సుకు తహసీల్దార్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై రైతుల నుంచి స్వయంగా భూసమస్యల దరఖాస్తులను స్వీకరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలోని జూన్4 నుంచి జూన్20 వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు మండలంలోని 35 రెవెన్యూ గ్రామాలలో భూరెవెన్యూ సదస్సులు నిర్వహించగా ఇందులో రైతుల నుంచి 2633 భూసమస్యల దరఖాస్తులు స్వీకరించగా, ఈదరఖాస్తులను ఆన్లైన్‌చేసి ఆగస్టు 14వరకు పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ శ్రీనివాస్‌తెలిపారు. ఈరెవెన్యూసదస్సులకు గ్రామాలలోని రైతులు ప్రతిఒక్కరు కాజరై వారి భూసమస్యలకు సంబంధించిన వివరాలను రెవెన్యూశాఖ అధికారులకు అందజేసి రెవెన్యూ సిబ్బందికి రైతులు అన్ని విధాలుగా సహకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సిద్ధిరామిరెడ్డి, రెవెన్యూ సిబ్బందితో పాటు ఆయా గ్రామాల నాయకులు మద్దూర్ మాజీ సర్పంచ్ శివకుమార్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జల జగపతి, రైతులు సాయిలు, ప్రేమ్‌కుమార్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.


## బిసిలను మోసం చేస్తే సహించం

-నాచారం ఆలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి

**గజ్వేల్ టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:**
బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసిలను మోసం చేస్తే సహించబోమని నాచారం ఆలయ మాజీ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు దిగివచ్చి బిసిలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ కల్పించకపోవడం వల్ల బిసిలు రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఆర్థికంగా వెనుకబడిపోతున్నారని అన్నారు. బిసికులాలలో ఒక్కో కులానికి ఎంపిటిసి, వార్డు మెంబర్ కూడా ఇవ్వని కులాలు చాలా ఉన్నాయన్నారు. అన్ని విధాలా అన్యాయానికి గురవుతున్న బిసిలకు రిజర్వేషన్‌తోనే న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక ఎన్నికలకు ముందు రిజర్వేషన్ కల్పించకపోతే గ్రామాల్లో ఒక్కో పోస్టుకు 200 నామినేషన్లు వేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది కొట్టాల యాదగిరి డిమాండ్ చేశారు.

## అభివృద్ధిని అడ్డుకుంటున్న జిల్లా ఇన్చార్జి మంత్రి

-దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటస్వామిగౌడ్

**దుబ్బాక, జూన్ 21, ప్రభాతవార్త:**
దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిని నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రోటోకాల్ అనేపేరుతో కావాలనే అడ్డుకుంటున్నారని దుబ్బాక బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామిగౌడ్ ఆరోపించారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజున జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు సర్టిఫికెట్ల పంపిణీ అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయ లబ్ది కోసమే కొత్త ప్రభాకర్ రెడ్డి అడ్డుకుంటున్నారని విమర్శించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి చేస్తున్న ఈ డ్రామాలు అన్నీ మాజీమంత్రి హరీష్‌రావు పన్నినకుట్రలో భాగమని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని ఇళ్లు మంజూరు చేసిందో, వాటి నాణ్యతపై సమాధానం చెప్పాలని, దీనిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని తేదీని ప్రకటించాలని కొత్త ప్రభాకర్‌రెడ్డిని కోరారు. దుబ్బాక అభివృద్ధి కోసం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అంకితభావంతో పనిచేస్తున్నారని, ప్రజల అభ్యున్నతే తమ ముఖ్యలక్ష ్యమని స్పష్టంచేశారు. కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ వెలుపుల యాదగిరిముదిరాజ్, ఇందిరమ్మకమిటీ సభ్యులు గడ్డం యాదగిరి, గోపరి లక్ష్మీ ్మరమేష్, బొమ్మరపు సుకన్య, ఎల్లం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.